01
14 శుక్రవారం ఆగస్టు 2026

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

## లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్‌కు

# పాక్ అండ...

- పాక్‌వైపు కన్నెత్తితో భారత్ సర్వనాశనం తప్పదు
- అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రేలాపన

న్యూఢిల్లీ,ఆగస్టు13నీలగిరి వార్త



పంద్రాగస్టు వేడుకలను రెండు రోజుల్లో భారత్ జరుపుకోనుంది. అలాంటి వేళ.. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి, అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హఫీజ్ సయీద్‌కు తాను సేవకుడిని ఆయన ప్రకటించారు. హఫీజ్ సయీద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాకిస్థాన్ వైపు కనీసం కన్నెత్తి చూస్తే భారత్‌ను అల్లా నాశనం చేస్తారని హెచ్చరించారు.

...మిగతా 2 లో...



## మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన

# ఘనత కాంగ్రెస్‌దే

- కొందరు 4శాతం రిజర్వేషన్లపై కోర్టు మెట్లెక్కారు
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి
- మైనార్టీల ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్13నీలగిరి వార్త:

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు.

...మిగతా 2 లో...

## దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర...

- త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్టు13నీలగిరి వార్త:



దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి బొగ్గు ధరలను పెంచలేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా సిమెంట్, స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన ధరల విషయంలోనూ పెరుగుదలను నియంత్రించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మినరల్స్ అంశంలో రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేయబోదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పన్నులు, సెస్‌ల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకోదని తెలి ఓ పారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులు, అధికారాలను గౌరవిస్తూనే ఖనిజ రంగ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. దేశంలో మినరల్స్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

## వేలం వెర్రిగా భూముల అమ్మకం...

- ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం
- రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్13నీలగిరి వార్త:



రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. 'ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతు న్నావు' అంటూ ఫైర్ అయ్యారు.

...మిగతా 2 లో...

## పిల్లల ఆరోగ్యంపై

# ఆటలొద్దు...

- ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే
- మీతో కాకపోతే మేమే ఆ పని చేస్తాం
- కేంద్రానికి సుప్రీం కోర్టు చురకలు



న్యూఢిల్లీ,ఆగస్ట్13(నీలగిరి వార్త

: అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది.

...మిగతా 2 లో...



## బిసి మహిళలకు స్వయం ఉపాధి

- ఉచిత కుట్టుమిషన్లు ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,ఆగస్ట్13నీలగిరి వార్త:

బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధిని ప్రోత్స హించేందుకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని పొన్నం చెప్పారు. బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అంది స్తామని..

...మిగతా 2 లో...

## అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌కు మద్దతు...

- ప్రభుత్వ మద్దతు లేకుంటే పనులు జరగవు
- మాజీ స్పీకర్ పోచారం మరోమారు హాట్ కామెంట్స్

కామారెడ్డి,ఆగస్ట్13నీలగిరి వార్త

అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌కి మద్దతు ఇచ్చానని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. అన్నం పెట్టిన వాళ్లను మరిచిపోతే పుట్టగతులుండవన్నారు. కేసీఆర్ చేశారు కాబట్టే.. చేశారని చెప్పానని..

...మిగతా 2 లో...



## టెస్సరాక్ట్ సంస్థకు భూకేటాయింపులపై రాజకీయం

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మండిపాటు

న్యూఢిల్లీ,ఆగస్ట్13నీలగిరి వార్త



టెస్సరాక్ట్ సంస్థకు కేటాయించిన భూములపై బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ఆయన మాట్లాడారు. 'ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో బీఆర్ఎస్ హయాంలో 54 కంపె నీలకు భూ కేటాయింపులు జరిగాయి. వారి హయాంలో ఎకరాకు రూ.30 లక్షల నుంచి రూ.80లక్షల చొప్పున ఇచ్చారు. ఎకరా రూ.1.50 కోట్లకు కేటాయించాం. 5 ఎకరాలు కావాలని టెస్సరాక్ట్ సంస్థ 2024లో దరఖాస్తు చేసుకుంది. అందరికీ కేటాయిం చినట్టు గానే ఆ సంస్థకు కూడా ఎకరా రూ.1.50 కోట్ల చొప్పున ఇచ్చాం. 2025 వరకు టెస్సరాక్ట్ సంస్థకు కొండల్‌రెడ్డి డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ కాదని ఎంపీ చామల వివరించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిన కళ్యాణలక్ష్మి

- పేదింటి పిల్లలకు శాపంగా మారిన కాంగ్రెస్ తీరు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



# రాంజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

## ఒదలకు మెరుగైన వైద్యం అందించాలి

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండ పట్టణంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ పక్కన రాంజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని డాక్టర్ రాంజీ నాయక్ డాక్టర్ రవి ప్రకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆసుపత్రి నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంజీ నాయక్ లాంటి వైద్యులు తిరిగి మన ప్రాంతంలో వైద్య వృత్తి కొనసాగించడం తో వైద్య సేవలు మెరుగవుతాయని అన్నారు. ఆయన గతంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించారని తెలిపారు. వైద్యో నారాయణో హరి వైద్యులు దేవులతో సమానమని ప్రాణాలను కాపాడే వైద్యులను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఎంఏ సిరాజ్ ఖాన్ , కిన్నెర హరికృష్ణ, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి,హనుమంతు వెంకటేష్ గౌడ్ కౌన్సిలర్లు ఎండి యునుస్ , హనుమంతు సాయి చంద్ర గౌడ్, కేతావత్ అజయ్ చంద్ర, గాజుల మురళి, పాపా నాయక్, మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్, వైయస్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ధనుష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

నేరేడుగొమ్ము మండలానికి చెందిన చందంపేట మాజీ వైస్ ఎంపీపీ వాంకునావత్ పాప నాయక్ కుమారుడు ధనుష్ అనారోగ్యంతో దేవరకొండ పట్టణంలోని శంకర్ నాయక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రికి వెళ్లి ధనుష్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా ధనుష్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ధనుష్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయ సహకారాలకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే బాలు నాయక్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమావత్ శంకర్ నాయక్, నల్లగొండ పార్లమెంటు కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేతావత్ హేమ్లా నాయక్, మాజీ సర్పంచ్ లక్పతి నాయక్, తదితరులు పాల్గొన్నారు



# లక్ష్మీ విజయ సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే

## ఎమ్మెల్యే ను సన్మానించిన డాక్టర్ ఆర్. శంకర్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని లక్ష్మీ విజయ సూపర్ మల్టీస్పెషల్టి ఆసుపత్రిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామావత్ శంకర్ నాయక్ ఎమ్మెల్యే బాలు నాయక్ సాదరంగా ఆహ్వానించి శాలవతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా మెరుగైన వైద్యం అందించడంతోపాటు హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండ లాంటి ప్రాంతాలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంఏ సిరాజ్ ఖాన్, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, పాపా నాయక్,



# శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత





## బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

డిండి దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండలంలోని ఉమ్మడి వీరబోయన పల్లి గ్రామ పంచాయతీ ప్రస్తుత శక్రు తండా గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయంని కి బిఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గురువారం దర్శించుకొని నూతన దేవాలయం నిర్మాణానికి తమ వంతు సహాయంగా కొంత నగదును అందజేశారు అనంతరం వారిని శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో శక్రూ తండా సర్పంచ్ కేతవత్ బాద్య నాయక్, రామావత్ రెడ్యానాయక్, నారాయణ సింగ్, తావుర్య, రమేష్ నాయక్ ,దశరథ్ ,రంజిత్ ,గన్య, లక్ష్మణ్ ,యాకూబ్ ,పుల్ సింగ్ ,శంకర్ ,నేనావత్ శ్రీను, శ్రీను, శంకర్,రవీందర్, సిత్య, పాండు, తిరుపతి, నిరంజన్, దేవీలాల్, రెక్కీ లాల్,దశరథం,శివకుమార్, తండా ప్రజలు పాల్గొనారు

# ఈనెల 14న మధ్యాహ్నం 12 నుండి 3 వరకు విద్యుత్తుకు అంతరాయం

దేవరకొండ నీలగిరి వార్త

132 కె.వి కందుకూరు సబ్ స్టేషన్ లో మెయింటైనెన్స్ కారణంగా శుక్రవారం పడమటిపల్లి, తాటికొల్ , సబ్ స్టేషన్ పరిధి లో, ఎర్రరాం సబ్ స్టేషన్ రామంతాపూర్ సబ్ స్టేషన్ మరియు చందంపేట పరిధిలో ని గ్రామాలకు మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటది. రైతులు, వినియోగదరులు సహకరించగలరు.విద్యుత్ శాఖ, డి ఈ దేవరకొండ

# గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన గ్రామస్తులు

చొప్పదండి ని.వ గంగాధర మండలం ఆగష్టు 13,ప్రజా క్రాంతి

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మధురా నగర్ లోని ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గురువారం గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని దశాబ్ద కాలంగా గ్రామస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన సమయంలో తప్పకుండా గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. గర్శకుర్తి గ్రామాన్ని చేనేత హబ్ గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గర్శకుర్తికి ఆహ్వానించి ఇక్కడి చేనేత కార్మికులకు మరింత ఆర్థిక చేయూతనివ్వడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ రాజేశం,చిప్ప చక్రపాణి,దూస రాజమౌళి,అన్నాల్ దాస్ శ్రీనివాస్,కొలిపాక రాజు,మల్లికార్జున్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి- ఎయిడ్స్ లు పార తోడదాం.

## ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్బారావు.

నీలగిరి వార్త

హెచ్ ఐ వి-ఎయిడ్స్ కళాశాల జంతుశాస్త్ర విభాగం, హెల్త్ కేర్ విభాగం మరియు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఐసీటీసీ విభాగాల ఆధ్వర్యం లో సంయుక్తం గా ఏర్పాటు చేసిన సమావేశం లో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు పిలుపునిచ్చారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ విభాగ కౌన్సిలర్ శంకర్ ముఖ్య వక్త గా వ్యవహరించి ఎయిడ్స్ కేసులు ఒకప్పుడు అధికం గా ఉండేవని కానీ ఇప్పుడు ఈ అవగాహన కార్యక్రమాల వలన, ప్రభుత్వ చొరవ వలన చాలా తగ్గాయి అని 2030 వరకు ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం అని పిలుపునిచ్చారు. తదనంతరం జంతుశాస్త్ర విభాగం, హెల్త్ కేర్ విభాగాల అధిపతి డా.డీ. కిరణ్మయి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి కారణాలను, లక్షణాలను, నివారణ చికిత్సలను గురించి తెలుసుకోవాలని,విద్యార్థులు నిరక్షరాస్యులకు కూడా అవగాహన కలిగించాలని కోరారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.జి. సుబ్బారావు గారు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటించుకునే వ్యాధి అని,దీని మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హెల్త్ కేర్ అధ్యాపకులు బి.ప్రసాద్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ పి.సవిత, అధ్యాపకులు డా.జి.శారద, పి.శ్రీదేవి,సుమలత, నివేదిత,స్రవంతి, సమత మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా యాత్ర లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్:

నీలగిరి వార్త

భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రామడుగు మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం నుంచి ఛత్రపతి శివాజీ విగ్రహం వద్దకు బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరై వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా కుల మత బేధం లేకుండా జాతీయ భావాన్ని దేశ భక్తి ని పెంపొందించుకోవలని అన్నారు.ప్రతి ఒక్కరికి దేశం పట్ల సమాజం పట్ల గౌరవంగా ఉండలని వారు సూచించారు.ప్రతి ఇంటి మీద జాతీయ జెండాలను కట్టుకోవాలాని సూచించారు.దేశ భక్తి ని పెంచడమే హార్ ఘర్ తిరంగా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్ గుంట అశోక్ మండల ఉపాధ్యక్షుడు మాదం శివ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బద్దం లక్ష్మారెడ్డి యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల రాజు(ఓబీసీ)మోర్చా మండల అధ్యక్షుడు జంగిలి కరుణాకర్ సీనియర్ నాయకులు దయ్యాల వీరమల్లు తడగొండ అశోక్ గోపు అనంత రెడ్డి యువ మోర్చా నాయకులు బండారి శ్రీనివాస్ ఎడవెల్లి లక్ష్మణ్ బీర్ల వినోద్ శ్రీకాంత్ మండల కార్యవర్గ సభ్యులు వేముల రమేష్ పురంశెట్టి మల్లేశం వంచ మనోజ్ బూత్ అధ్యక్షులు కడారి శ్రీనివాస్ దైవల తిరుపతి బుర్ర శ్రీధర్ ఎగుర్ల ఎల్లయ్య పెంచాల అంజి వెంకటేశం రామకృష్ణ లంక నర్సింగమ్ తదితరులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ లో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీ: పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు

నీలగిరి వార్త

భారీ తీవర్ణ జెండా తో వేలాది మంది విద్యార్థుల ప్రదర్శనలు దేశభక్తి భావనను చాటిచెబుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో త్రివర్ణ పతాకాలతో భారీ 'తిరంగా ర్యాలీ' కన్నులపండువగా సాగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' పిలుపులో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఈ ర్యాలీని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పోతుగంటి భరత్ ప్రసాద్, నాయకులు నరేందర్ గౌడ్, ప్రమోద్ కుమార్ తో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలతో నాగర్ కర్నూల్ పట్టణ పుర వీధులు మార్మోగాయి. ఈ ర్యాలీ జిల్లా కేంద్రంలోని ముఖ్య కూడళ్ల గుండా సాగుతూ ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని రగిలించింది.దేశాన్ని ఐకమత్యంగా ఉంచే శక్తి త్రివర్ణ పతాకానిది: భరత్ ప్రసాద్ ఈ సందర్భంగా భరత్ ప్రసాద్ మాట్లాడుతూ... "భారతీయ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడానికి, యువతలో దేశభక్తిని పెంపొందించడానికి తిరంగా ర్యాలీలు ఎంతగానో దోహదపడతాయి. ప్రతీ ఒక్కరూ తమ నివాసాలపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశ సమగ్రత మరియు ఐక్యతను చాటాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ్, ప్రమోద్ కుమార్ మాట్లాడూతూ... దేశ ప్రగతి కోసం మరియు జాతీయ భావనను విస్తృతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈ ర్యాలీలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు, యువజన మోర్చా నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు , భారీ సంఖ్యలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



# ఎల్లమ్మకు భక్తుల బోనాల సమర్పణ.

**రాయదుర్గం నీలగిరి వార్త :**

రాయదుర్గం పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో శ్రీను,ఆరుణ దంపతుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ పూజలు, ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, డప్పు చప్పుళ్ల నడుమ భక్తి గీతాలు ఆలపిస్తూ ఊరేగింపుగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మేకపోతును బలి ఇచ్చి, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆండాలమ్మ శివశక్తులు రంగంలోకి వచ్చి భవిష్యవాణి చెప్పడంతో భక్తులు ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయారు. సంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ప్రశాంత్‌నగర్ పరిసరాలు జాతర శోభను సంతరించుకున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.





# ఘనంగా గచ్చిబౌలి డివిజన్ తిరంగార్యాలీ

## పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

మన జాతీయ జెండా 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవానికి, స్వాతంత్రం కోసం ఎందరో సమరయోధుల త్యాగానికి, మన ఐక్యతకు ప్రతీక బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఆగస్టు 15 వరకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్కరూ వారి ఇళ్లపై, వ్యాపార సంస్థలపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరినగచ్చిబౌలి తాజమాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. స్వాతంత్ర సమరయోధులు స్మరించుకునేందుకు , మన దేశభక్తిని , ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు మన కేంద్ర ప్రభుత్వం, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం రోజు గచ్చిబౌలి డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నానక్ రామ్ గూడ నుండి గోపనపల్లి వరకు చేపట్టిన తిరంగా ర్యాలీ లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జాతీయ జెండా మన 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవానికి, స్వాతంత్రం కోసం ఎందరో సమరయోధుల త్యాగానికి, మన ఐక్యతకు ప్రతీక అని తెలుపుతూ, మన ప్రధాని నరేంద్ర మోదీ మనం ప్రతి పండగ ప్రతి ఇంటిలో ఎలా చేసుకుంటామో స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా ప్రతి ఇంట్లో ఒక పండుగలా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగిందని, మనం ప్రతి ఇంటిపై మన తిరంగా ఎగరవేయడం వల్ల పిల్లల్లో చిన్ననాటి నుంచే దేశం పట్ల భక్తి, గౌరవం, బాధ్యత పెరుగుతాయన్నారు, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడానికే ఇదొక గొప్ప అవకాశమని, అలాగే సరిహద్దుల్లో ఎండనక, వాననక రాత్రింబవళ్లు మనల్ని కాపాడుతున్న సైనికులకు గౌరవప్రదంగా వందనం సమర్పించే వేదిక ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమమన్నారు, అలాగే మనకు కావలసిన వస్తువులను మనమే తయారు చేసుకుందాం, మన వస్తువులనే



వాడుదాం, వికసిత్ భారత్ లో ప్రతి ఒక్కరం భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు, ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరూ మన ఇళ్లపై, వ్యాపార సంస్థలపై జాతీయ జెండాను ఎగురవేసి మన దేశభక్తిని ప్రపంచానికి తెలియజేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్, డివిజన్ అధ్యక్షులు శివా సింగ్, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, స్వామి గౌడ్, లక్మన్, నరేందర్ యాదవ్,దయాకర్, కిషన్ గౌలి, తిరుపతి, ప్రకాష్, సూర్య, లక్ష్మణ్, బబ్లూ సింగ్, రాజు, దినేష్ యాదవ్,రాకేష్, ఆసవరి , అంబన్, ప్రసాద్, శేఖర్, సుమన్, శ్రీశైలం, రవీంద్ర ,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్ల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోండి

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి**

**వికారాబాద్ 16వ వార్డు గంగారం కౌన్సిలర్ మున్నూరు పుష్పలత శ్రీకాంత్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తోందని 16వ వార్డు గంగారం కౌన్సిలర్ మున్నూరు పుష్పలత శ్రీకాంత్ తెలిపారు. ముఖ్యంగా పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవాలనే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.
మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కొత్త పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ కూడా కొనసాగుతోందన్నారు. 16వ వార్డు గంగారం లో ఇప్పటివరకు కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోని అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే ఆలస్యం చేయకుండా తమ వివరాలను సమర్పించాలని కౌన్సిలర్ మున్నూరు పుష్పలత శ్రీకాంత్ కోరారు. అర్హులైన వారు అవసరమైన వివరాలు, సంబంధిత పత్రాలతో తనను సంప్రదించడంతో పాటు వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కూడా దరఖాస్తు వివరాలను సమర్పించవచ్చని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, దరఖాస్తు ప్రక్రియలో సహకరిస్తామని తెలిపారు. పింఛన్ కోసం అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా యూనిఫామ్ ల పంపిణీ





**ఎమ్మెల్యే కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కూడా గ్రామ ప్రజలు**

**త్వరగా పూర్తిచేసి తమ సొంతింటి కలను నెరవేర్చుకోవాలి**

**లింగంపల్లి గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబు పేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లింగంపల్లి గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా యూనిఫామ్ లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన సర్పంచ్ ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు అదేవిధంగా చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య కృషితో లింగంపల్లిలో నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసుకుని తమ సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడు ముందుంటామని గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో. గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి. రెండవ వార్డ్ మెంబర్. గౌతమి శంకర్ గౌడ్. ఉపాధ్యాయులు రమేష్. తదితరులు పాల్గొన్నారు.



# వీర్లపల్లి సహకారం.. విద్యుత్ సమస్యకు పరిష్కారం..

**ఉప్పరిగడ్డలో 25 కే.వి విద్యుత్ ట్రాన్ ఫార్మర్ ఏర్పాటు..**

**తీరిన లో వోల్టేజి సమస్య..**

**ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందు నాయక్**

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ అగస్ట్ 13**



అడిగిన వెంటనే స్పందించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించిన సహకారంతో ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటయింది. ఫలితంగా ఎంతో కాలంగా వేధిస్తున్న లోవోల్టేజి సమస్య తీరింది. గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లేని కారణంగా తీవ్రమైన లోవోల్టేజీతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ చందు నాయక్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన 25 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను గ్రామానికి మంజూరు చేశారు. గురువారం సర్పంచ్ ఆధ్వర్యంలో దీనిని ప్రారంభించారు. ఈ ప్రారం...

# 10 లక్షల ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్వాక్రా భవనం నిర్మాణానికి శ్రీకారం

**డ్వాక్రా మహిళా కోసం పది లక్షలతో భవనం గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవ**

**మహిళల సంక్షేమానికి పెద్దపీట డ్వాక్రా మహిళల భవన నిర్మాణం చేపట్టిన గ్రామ సర్పంచ్**

**మాజీ వైస్ ఎంపీపీ కౌకుంట్ల బందెయ్య గౌడ్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



అక్నాపూర్ గ్రామంలో మహిళా సంఘాల కోసం డ్వాక్రా భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్వాక్రా భవనానికి గ్రామ ఉపసర్పంచ్ బేగరి సంజీవ్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ కౌకుంట్ల బంధయ్యగౌడ్ భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో మహిళా సంఘాలు బలోపేతం కావడంతో పాటు స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు ప్రత్యేక భవనం అవసరమైంది. ఈ నేపథ్యంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్వాక్రా భవనాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బేగరి సంజీవ్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ కౌకుంట్ల బంధయ్యగౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన సమావేశాలు, కార్యక్రమాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునేందుకు డ్వాక్రా భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. డ్వాక్రా భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సభ్యులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక వసతి లభించనుంది. దీంతో మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత చురుగ్గా కొనసాగేందుకు అవకాశం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలోగ్రామ ఉపసర్పంచ్ బేగరి సంజీవ్ రావు, మండల మాజీవైస్ ఎంపీపి కౌకుంట్ల బంధయ్య గౌడ్, గ్రామ కార్యదర్శి చంద్రకళ,ఏఈ శశికుమార్,గ్రామ పాలకవర్గం,వార్డు సభ్యులు మోహిన్, శేఖర్,లక్ష్మి,మహిళా సంఘాల నాయకురాలు సువర్ణ తిరుపతమ్మ, ప్రేమలత,నాయకులు బలరాం,శ్రీనివాస్ పంతులు, మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి,మురళి గౌడ్, రాంచంద్రయ్య,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శిగా నాని నియామకం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన పప్పోప్పుల లక్ష్మణ్ (నాని) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఈ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.నాని నియామకం పట్ల కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి యువతను సమాయత్తం చేయడంలో ఆయన మరింత చురుగ్గా వ్యవహరిస్తారనే నమ్మకాన్ని నాయకులు వెలిబుచ్చారు. పార్టీలో యువ నాయకులకు సముచిత ప్రాధాన్యత లభించడం పట్ల స్థానిక శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.



## మహా వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులులి

**నీలగిరి వార్త ప్రతినిధి**

శ్రీశైలం ఉత్తర ద్వారంగా వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రంగా భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది నల్లమల అడవుల మధ్య, ప్రకృతి రమణీయతతో కొలువై ఉన్న ఉమామహేశ్వరం క్షేత్రానికి విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది ఈ పవిత్ర పుణ్యక్షేత్రంలో ఈ రోజు ఉదయం గురువారం రోజున మహా వరుణ యాగం నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు ఈ మహా వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు సస్యశ్యామలంగా వర్ధిల్లాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ యాగాన్ని నిర్వహించ డం జరిగింది శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవరెడ్డి, పాలకమండలి సభ్యులు మహా వరుణ యాగం ఏర్పాట్లను చేశారు నల్లమల అచ్చంపేటకు ఆధ్యాత్మిక వైభవాన్ని చాటే శ్రీ ఉమామహేశ్వరం...భక్తి, ప్రకృతి, ఆధ్యాత్మికతల సంగమమైన మహా పుణ్యక్షేత్రం....ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బీరశీ మాధవరెడ్డి, పాలకమండలి సభ్యులు, వేద పండితులు ఆలయ అర్చకులు భక్తులు ప్రజలు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు



## రామగిరి జిల్లాపై సందడే... సందడి...

### శ్రావణమాసం.. భక్తులతో కిటకిట.

**జబ్బార్ ఖాన్ కమాన్ పూర్ నీలగిరి వార్త ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో అతి ముఖ్యమైన ప్రదేశాల్లో రామగిరి జిల్లా ఒకటి. దీని చరిత్ర ఇలా ఉంది.శ్రావణ మాసం వచ్చిందంటే చాలు.. పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా పర్యాటకులతో సందడిగా మారుతుంది. చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన ఈ ఖిల్లా ప్రకృతి అందాలతో మమేకమై పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఎత్తైన కొండపై విస్తరించిన కోట నిర్మాణాలు, పురాతన కట్టడాల ఆనవాళ్లు, కొండల మధ్య పచ్చని ప్రకృతి దృశ్యాలు రామగిరి ఖిల్లాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

**చరిత్రను చాటే రాతి కట్టడాలు**

రామగిరి ఖిల్లా తెలంగాణలోని ప్రముఖ చారిత్రక ప్రదేశాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. శతాబ్దాల చరిత్రను తనలో దాచుకున్న ఈ ప్రాంతంలో పురాతన కోట గోడలు, రాతి నిర్మాణాలు, బురుజులు, శిథిలావస్థకు చేరిన కట్టడాలు గత వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తాయి. ఖిల్లా పరిసరాల్లో అడుగుపెట్టగానే అప్పటి రాజులు, పాలకులు నిర్మించిన రక్షణ వ్యవస్థలు, కోట నిర్మాణ నైపుణ్యం గురించి తెలుసుకునే అవకాశం పర్యాటకులకు లభిస్తుంది.

**శ్రావణంలో ప్రకృతి సోయగం**

వర్షాకాలంలో రామగిరి ఖిల్లా అందాలు మరింత రెట్టింపవుతాయి. కొండలపై పచ్చదనం పరుచుకోవడంతో పాటు వర్షపు నీటితో ప్రకృతి సరికొత్త రూపాన్ని సంతరించుకుంటుంది. కొండపై నుంచి చుట్టుపక్కల ప్రాంతాలను వీక్షిస్తే పచ్చని పొలాలు, కొండలు, గ్రామీణ ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి. దీంతో శ్రావణ మాసంలో కుటుంబాలతో, స్నేహితులతో కలిసి ఖిల్లాను సందర్శించే వారి సంఖ్య పెరుగుతోంది.

**యువతకు ప్రత్యేక ఆకర్షణ**

ప్రకృతి అందాలు, చారిత్రక కట్టడాలు కలగలిసిన రామగిరి ఖిల్లా యువతను కూడా విశేషంగా ఆకర్షిస్తోంది. కొండ ప్రాంతంలో నడక, ప్రకృతి వీక్షణ, ఫొటోలు తీసుకోవడం వంటి వాటికి అనువైన వాతావరణం ఉండటంతో వారాంతాల్లో సందర్శకుల రద్దీ కనిపిస్తోంది. వర్షాకాలంలో ఖిల్లా పరిసరాల్లో పచ్చదనం మరింత ఆకట్టుకోవడంతో సామాజిక మాధ్యమాల్లోనూ ఈ ప్రాంతానికి సంబంధించిన చిత్రాలు, దృశ్యాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి.

**పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలి**

చారిత్రక ప్రాధాన్యతతో పాటు ప్రకృతి సౌందర్యం ఉన్న రామగిరి ఖిల్లాను మరింత అభివృద్ధి చేస్తే పెద్దపల్లి జిల్లాలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి ప్రదేశాలు, సమాచార ఫలకాలు, రహదారి సౌకర్యాలను మెరుగుపరిస్తే సందర్శకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఖిల్లా చారిత్రక విశిష్టతను వివరించే ప్రత్యేక పర్యాటక సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





**చరిత్రను తెలుసుకుంటూ.. ప్రకృతిని ఆస్వాదిస్తూ**

శ్రావణ మాసంలో రామగిరి ఖిల్లాను సందర్శించడం అంటే ఒకవైపు తెలంగాణ చరిత్ర వైభవాన్ని తెలుసుకోవడం, మరోవైపు వర్షాకాల ప్రకృతి అందాలను ఆస్వాదించడం. పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఈ చారిత్రక సంపదను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. సరైన ప్రాచుర్యం, పర్యాటక అభివృద్ధి చర్యలు అందితే రామగిరి ఖిల్లా జిల్లా పర్యాటక పటంలో మరింత ప్రత్యేక స్థానాన్ని సంపాదించే అవకాశం ఉంది.

## శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలకు హాజరు కావాలని మంత్రులకు ఆహ్వాన పత్రికలు అందజేత

**మంత్రాలయం ఆగస్టు 13 నీలగిరి వార్త**

మంత్రాలయంశ్రీ రాఘవేంద్ర స్వామి వారి 355 వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 2 వరకు జరిగే సప్తరాత్రోత్సవాలకు హాజరు కావాలని కోరుతు పీఠాధిపతి ఆదేశానుసారం శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్, పీఆర్వో ఐపీ నరసింహ మూర్తి స్వామి తో పాటు కిరణ్ బెంగళూరు లోని కర్ణాటక డిప్యూటీ సీఎం మరియు రెవెన్యూ శాఖ మంత్రి జి.పరమేశ్వర, ఆరోగ్య శాఖ మంత్రి యూటీ.ఖాదర్ లకు వేర్వేరు సమయాల్లో ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## పాముతో యువకుడు హల్ చల్... భయాందోళనలో గ్రామస్తులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి:మండల కేంద్రమైన తాళ్లపూడిలోని పాలు వీధుల్లో ఓ యువకుడు హల్ చల్ చేశాడు . ఓ సంచిలో పామును పట్టుకుని సైకిల్‌పై వీధుల్లో తిరుగుతూ స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేశాడు.పామును చూసి ప్రజలు భయపడి దూరంగా వెళుతుండటంతో ఆ యువకుడు వారిని మరింత భయపెట్టే ప్రయత్నం చేశాడు. "వెయ్యి రూపాయలు ఇస్తారా? లేక ఈ పామును మీ ఇంటి వద్దే వదిలేయమంటారా?" అంటూ వింతగా మాట్లాడుతూ హల్ చల్ చేశాడు.ఈ తతంగాన్ని చూసి విసిగిపోయిన ఒక స్థానికుడు, ఆ పామును చంపి వస్తే డబ్బులిస్తానని చెప్పినా ఆ యువకుడు వినిపించుకోలేదు. పరిస్థితి ఇలా ఉండగా, కొంతమంది గ్రామస్తులు ధైర్యం చేసి ఆ యువకుడిని తీవ్రంగా హెచ్చరించారు. దీంతో భయపడిపోయిన అతడు సైకిల్‌ను, సంచిలోని చనిపోయిన పామును అక్కడే వదిలేసి పరారయ్యాడు.ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి అసాధారణ ప్రవర్తన కలిగిన వారిపై, వన్యప్రాణులను పట్టుకుని భయభ్రాంతులకు గురిచేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, పంద్రాగస్టు వేడుక ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

**నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ నెల 15న సంగారెడ్డిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనుండగా, జిల్లా స్థాయిలో నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సలహాదారులు, ఎం.పీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, రేషన్ కార్డు లు కలిగిన లబ్దిదారులు హాజరు కానున్న దృష్ట్యా, పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. వేదికను అందంగా ముస్తాబు చేయాలని, ప్రోటోకాల్ ను అనుసరిస్తూ ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా గందరగోళానికి తావు లేకుండా ముందస్తుగానే పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ వంటి అన్ని ఏర్పాట్లు చక్కబెట్టుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు




బాధ్యతలు పురమాయించారు. అలాగే, ఈ నెల 15న ఉదయం వేళలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కూడా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా తెలిపేలా ముఖ్య అతిథి ప్రసంగం నివేదిక ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్లను, శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సత్కరించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు వేడుకలను వీక్షించేందుకు వీలుగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని అన్నారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టం, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక, వైద్య సేవలు తదితర అన్ని ఏర్పాట్లను సరిచూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, సీ.పీ.ఓ కిషన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రాణి రుద్రమ దేవి ప్రాంగణంలో పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గానికి నిర్వహించిన ఎన్నికల్లో పోలీస్ అధికారులు పోలీస్ అధికారుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత,ఐపిఎస్ అదేశాలతో ఎన్నికల నోడల్ అధికారి అదనపు డిసిపి ప్రభాకర్ రావు,ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు డిసిపి శ్రీనివాస్, ఏసిపిలు సదయ్య, నాగయ్యల పర్యవేక్షణలో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నిక సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్నికలు జరుగుతున్న ప్రాంతానికి చేరుకోని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ నోడల్, ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు చేసారు.ఈ రోజు నిర్వహించిన ఎన్నికల్లో 110 వివిధ హోదాలు కలిగిన పోలీస్ అధికారులు తమ ఓటు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో కానిస్టేబుల్ కొండా కరుణాకర్(ధర్మసాగర్ పోలీస్ స్టేషన్), ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ టి.బాబుపై 17 ఓట్ల అధిక్యంతో వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా బి.సతీష్( ఆర్.ఐ), బి.శరత్ కుమర్(ఆర్.ఎస్.ఐ), ప్రధాన కార్యదర్శి గా ఇ.వీరభద్ర రావు (దామెర ఎస్.ఐ),సంయుక్త కార్యదర్శి టి.నరేష్ ( కాజీపేట కానిస్టేబుల్), కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ప్రవీణ్ కుమార్ (ఏ.ఆర్ కానిస్టేబుల్), కోశాధికారి బి.నరేష్ (పాలకుర్తి కానిస్టేబుల్), కార్యనిర్వహక సభ్యులుగా యం. తులసి (మహిళా కానిస్టేబుల్ కాజీపేట), సి.హెచ్ మహేందర్ యాదవ్ (ఏ.ఆర్ కానిస్టేబుల్), ఏ.రమేష్ (ఏ.ఆర్ కానిస్టేబుల్),ఎన్. ప్రవీణ్ (సుబేదారి కానిస్టేబుల్), యం.డి తాజుద్దీన్ (హన్మకొండ ట్రాఫిక్ కానిస్టేబుల్), పి.సర్వేశ్ (పాలకుర్తి కానిస్టేబుల్) ఎన్నికైనారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎస్ వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం సభ్యులకు అభినందనలు తెలియజేశా రు.

# ప్రతి అర్హత కలిగిన ఓటరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

### డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ( ప్రక్రియలో ఎన్యూమరేషన్ దశలో సేకరించబడని లేదా "ఖఅఎశీశ్రీశ్రీవఝఎశ్రీవ"గా గుర్తించబడిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పూర్తి వివరాలను అందించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు నేడు వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి (ఐజుా) సత్య శారదకి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దీూా-1 మహమ్మద్ అయూబ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ గారు మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారమ్ సమర్పించలేదనే కారణంతో ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా ముసాయిదా ఓటర్ల జాబితాలో చోటు కోల్పోకూడదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ స్టేషన్ వారీగా సేకరించని ఎన్యూమరేషన్ ఫారమ్‌ల జాబితా, వాటిని ""గా గుర్తించడానికి గల కారణాలు, అలాగే నిబంధనలకు లోబడి అందుబాటులో ఉన్న ఓటర్ల సంప్రదింపు వివరాలను అందించాలని ఆయన కోరారు.ఈ వివరాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాం), సమన్వయ బృందాలు క్షేత్రస్థాయిలో సంబంధిత ఓటర్లను గుర్తించి, వారికి అవసరమైన అవగాహన కల్పించి, క్లెయిమ్స్ ఆబ్జెక్షన్స్ ప్రక్రియలో తమ ఓటు హక్కును పరిరక్షించుకునేలా సహకారం అందిస్తాయని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అనర్హతలు లేదా పొరపాట్లకు తావులేకుండా పారదర్శకమైన, సమగ్ర, ఖచ్చితమైన మరియు లోపరహిత ఓటర్ల జాబితా రూపొందించేందుకు ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని మహమ్మద్ అయూబ్ స్పష్టం చేశారు.



# ఆర్ట్స్ కళాశాలలో క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వాహకులు సుదర్శన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి నాణ్యమైన ఆహారం, అల్పాహారం అందుబాటులో ఉండేలా క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుకారి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం నూతన క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండే ధరలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేలా క్యాంటీన్ నిర్వహణ కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి.

### పైలాన్ నిర్మాణ పనులు, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన.

### మంత్రి అనసూయ సీతక్క, కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ రామ్నాథ్ కేకన్ .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ములుగు జిల్లాలో ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని గురువారం రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పైలాన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.అనంతరం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.అనంతరం పాత్రికేయులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి ఎనిముల రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నాశీ సమయంలో మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అనంతరం వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిని గతంలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ములుగు జిల్లా కేంద్రం నకు చేరుకుని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా మూడు విడతల్లో సుమారు రూ.16 వేల కోట్లతో చేపట్టనున్న హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించిన అభివృద్ధి పనుల పైలాన్‌ను గట్టమ్మ సమీపంలో ఆవిష్కరిస్తారని తెలిపారు.ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో పెద్ద ఎత్తున రహదారి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి నూతన కలెక్టరేట్‌కు చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసే సభలో ప్రజలు, అభిమానులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ములుగు నియోజకవర్గ, జిల్లా ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన బీడీ కార్మికులకు పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలి.

### 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్లరవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రభుత్వం ప్రకటించిన విధంగా దరఖాస్తులు పెట్టుకున్న అర్హులైన వృద్ధాప్య బీడీ కార్మికులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడు ప్రభుత్వం వితంతు వికలాంగులు ఒంటరి మహిళ చేనేత గీత కార్మికుల పెన్షన్ దారుల వివరాలను సేకరిస్తున్నారని వృద్ధాప్య బీడీ కార్మికుల వివరములను సేకరించడం లేదని అన్నిటితో పాటు బీడీ వృద్ధాప్య పెన్షన్ల వివరాలను సేకరించకుంటే వరంగల్ మహా నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు గత మూడు సంవత్సరాల క్రితం వివిధ విభాగాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకుంటే అప్పటి అధికారులు వారి దరఖాస్తులను పరిశీలించి అప్రూవల్ చేసినారని మళ్లీ దరఖాస్తులు తీసుకోవడంలో ఏమీ అంతర్యమని మరుపల్ల రవి ప్రశ్నించినారు ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారని దీనివలన జిరాక్స్ సెంటర్లు ఆన్లైన్ల యజమానులు బాగుపడుతున్నారన్నారు ఇట్టి సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్,మరుపల్ల గౌతం, పోలేపాక రాజన్, బాబు, శెట్టి మోహన్, సాదుల రంజిత్, కుండే రాజు, టం టం నరసింహ, గోనె మధు, నామాల రాజు, చీర రమేష్, కెంచ ఆనంద్, కోరే సాంబమూర్తి, బౌరిశెట్టి సదానందం గౌడ,కోటేశ్వర్, కందగట్ల వినయ్, నరిగె సదానందం తదితరులు పాల్గొన్నారు.



# ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలి.

### అభివృద్ధి పనుల పురోగతిపై క్షేత్రస్థాయి పరిశీలించిన బల్దియా కమిషనర్ టి.వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగర పరిధిలోని కమర్షియల్ భవనాల యాజమాన్యాలు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, భవనాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలను నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని సూచించారు.గురువారం హన్మకొండ పరిధిలో ఫైర్ సేఫ్టీ నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీకి సంబంధించి ఎర్రగట్టుగుట్ట వద్ద ఉన్న షైన్ పాఠశాలతో పాటు భీమారంలోని ఎస్ఎస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ పరికరాలను కమిషనర్ పరిశీలించారు. అగ్ని ప్రమాదాల సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా పరికరాలు అందుబాటులో ఉన్నాయా, అవి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేశారా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరికరాల ఏర్పాటు, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం వరంగల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టి పూర్తిచేసిన 22వ డివిజన్‌లోని సుజిత్‌సింగ్‌నగర్, 13వ డివిజన్‌లోని ఎం.హెచ్.నగర్‌లో నిర్మించిన సీబీట్ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. పూర్తయిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు ప్రక్రియ కోసం పనుల నాణ్యత, పురోగతి తదితర వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 19వ డివిజన్ పరిధిలోని సొసైటీ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) నిర్మాణ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. అలాగే కరీమాబాద్, బట్టల బజార్ ప్రాంతాల్లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత, బిల్లుల చెల్లింపునకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఫైర్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసి, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా ఫైర్ అధికారి శంకర్ లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, డిప్యూటీ ఇంజనీర్ రంగారావు, స్టేషన్ ఫైర్ అధికారి రాజేశ్వర్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్లు మురళీకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి.

## ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలి.

## బిజెపి జిల్లా నాయకులు బక్కి రంజిత్ పటేల్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండా ను ఎగరవేసి ప్రతి భారతీయుడు జాతీయ జండా పట్ల గౌరవాన్ని దేశ భక్తి ని చాటాలని హర్ ఘర్ తిరంగా కార్యాక్రమం ప్రతి ఇంటా ఘనంగా నిర్వహించాలి అని బిజెపి జిల్లా నాయకులు భక్తి రంజిత్ పటేల్ కోరారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణమే స్పందించాలి.

## ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు.

## బల్దియా కమిషనర్ టి.వెంకన్నతో కలిసి 14వ డివిజన్ సమస్యలపై సమీక్ష

## డివిజన్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్థానికులు.

## సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తాం.

## కమిషనర్ టి.వెంకన్న

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజా సమస్యల పట్ల అధికారులు తక్షణమే స్పందించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్‌లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారంపై గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. బల్దియా కమిషనర్ టి.వెంకన్నతో కలిసి ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు సమావేశంలో పాల్గొని, డివిజన్‌లోని సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శానిటేషన్, ఇంజనీరింగ్, శ్మశానవాటికలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, విద్యుత్ తదితర సమస్యలను ఎమ్మెల్యే, కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నగరంలో సమగ్ర భూగర్భ డ్రైనేజీ (ఖఃణ) వ్యవస్థ ఏర్పాటుకు ముఖ్యమంత్రి పెద్దఎత్తున నిధులు కేటాయించారని, అందులో సింహభాగం తన నియోజకవర్గానికి, ముఖ్యంగా 14వ డివిజన్‌కు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కబ్జాల నియంత్రణకు చర్యలు చేపట్టామని తెలిపారు. తన నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో విలీన గ్రామాలు ఉన్నాయని, మడికొండ, హసన్‌పర్తి, మామునూరు ప్రాంతాల్లో పేద, సామాన్య ప్రజలు అధికంగా నివసిస్తున్నారని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో ఇళ్లలోకి మురుగునీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు. బల్దియా కమిషనర్ టి.వెంకన్న మాట్లాడుతూ, 14వ డివిజన్‌లో గుర్తించిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్‌లో ఇంజనీరింగ్‌కు సంబంధించి 62 పనులు మంజూరు కాగా, 39 పనులు పూర్తయ్యాయని, 8 పనులు పురోగతిలో ఉన్నాయని, మరో 8 పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. మిగిలిన పనులు అగ్రిమెంట్ దశలో ఉన్నాయని తెలిపారు. స్థానికులు ప్రస్తావించిన వీధి దీపాల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, శానిటేషన్ వాహనాలకు డ్రైవర్లను త్వరితగతిన నియమించి సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. 2020--21లో నిర్వహించిన సర్వేలో జరిగిన పొరపాట్ల కారణంగా నీటి సరఫరా లేకపోయినా బిల్లులు వస్తున్న సమస్య తమ దృష్టికి వచ్చిందని, దీని సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్మశానవాటికకు సంబంధించిన సమస్యను కూడా యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని తెలిపారు. ఇంటి నంబర్ల కేటాయింపుపై కమిషనర్ వివరిస్తూ, ప్రస్తుతం ఉన్న నంబర్లకు సంబంధించిన నోటరీ పత్రాలు సమర్పించిన వారికి హోల్డర్ నంబర్లు కేటాయిస్తున్నామని, పూర్తి స్థాయి ఇంటి నంబర్ల కేటాయింపుపై ప్రభుత్వం నుంచి నిర్ణయం రావాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు గోపాల్‌రావు, ఎంహెచ్ఓ డా. రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్‌బాబు, ఏసీపీ ఖలీల్, డీఈలు, ఏఈలు, స్థానిక డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ పెండింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి.

## కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన.

## వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అనుమతులను త్వరితగతిన మంజూరు చేసి, మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలో గురువారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేసి పరిస్థితిని వివరించారు. వరంగల్, పరిసర ప్రాంతాల్లో సుమారు 12 వేల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సీజీహెచ్ఎస్ వైద్య సేవలపై ఆధారపడుతున్నారని ఎంపీ వివరించారు. వరంగల్‌లో వెల్‌నెస్ సెంటర్ అందుబాటులో లేకపోవడంతో వైద్య సేవల కోసం 350 కి.మీ.కు పైగా దూరం ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, తరచూ వైద్య సేవలు అవసరమైన పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో ఆర్థిక అనుమతుల కోసం పెండింగ్‌లో ఉందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. భవనానికి సంబంధించిన ఫెయిర్ రెంట్ అసెస్‌మెంట్ ఇప్పటికే పూర్తయిందని, అద్దె ఫైల్‌కు ఆల్ ఇండియా రేడియో సీఈఓ ఆమోదం కూడా లభించిందని వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక అనుమతులను వెంటనే మంజూరు చేసి, మిగిలిన అధికారిక ప్రక్రియను పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డా.విజ్ఞప్తి చేశారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తే వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు

# మైనర్ బాలికపై అఘాయిత్యం

## -- నిందితుడి అరెస్ట్ రిమాండ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మైనర్ బాలికపై నిరంతరం లైంగిక దాడికి పాల్పడి, గర్భవతిని చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాధితురాలి రక్షణ సున్నితత్వాన్ని పరిగణనలోకి తీసుకుని వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి. కేసు వివరాలుబాధితురాలి తల్లి ఒక ప్రైవేట్ రంగంలో స్వీపర్‌గా పనిచేస్తోంది. భర్త వ్యసనాలకు బానిస కావడంతో, ఆమె తన ముగ్గురు కుమార్తెలతో కలిసి ఒక వ్యక్తితో సహజీవనం (ఆఙఐవ-ఱఅ) సాగిస్తోంది. సదరు వ్యక్తి ఆ కుటుంబ సంరక్షణ చూస్తూ, పిల్లల చదువు బాధ్యతలను కూడా తీసుకున్నాడు. ఈ క్రమంలో, సుమారు మూడేళ్ల క్రితం బాధితురాలిని ఒక బాలికల వసతి గృహం (ఎఃఆశ్రీవ) లో చేర్పించారు. అయితే, 2025 జూన్ నెలలో నిందితుడు తల్లికి తెలియకుండా సదరు వసతి గృహానికి వెళ్లి, బాలికకు తినుబండారాలు కొనిచ్చి, బైక్‌పై తన గదికి తీసుకువచ్చాడు. అక్కడ బాలికపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే కుటుంబం మొత్తాన్ని చంపేస్తానని బెదిరించాడు. భయాందోళనకు గురైన బాలిక ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేదు. నిందితుడు అదే విధంగా వసతి గృహం నుండి బాలికను పలుమార్లు తీసుకువచ్చి లైంగిక దాడిని కొనసాగించాడు. వెలుగులోకి వచ్చిన ఘటనఇటీవల బాలిక అనారోగ్యానికి గురై, కడుపు నొప్పితో బాధపడుతుండటాన్ని గమనించిన తల్లి గట్టిగా నిలదీయగా, నిందితుడు చేసిన అకృత్యాన్ని బాలిక వివరించింది. వెంటనే పరీక్షలు నిర్వహించగా బాలిక గర్భం దాల్చినట్లు నిర్ధారణ అయింది. దీనితో బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**నిందితుడి వివరాలు: పేరు: సంగాల విజయ్ కుమార్ (వయస్సు: 38 సంవత్సరాలు)**

వృత్తి: ఆటో డ్రైవర్ చట్టపరమైన సెక్షన్లు: ఖ/ం. 65(1), 64(2)(ఎ), 64(2)(ఒ), 351(2) మరియు సెక్షన్ 5(శ్రీ), 5(ఱ) 6 పోక్సో చట్టం-2012. పోలీస్ చర్యలు:బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా మట్వాడ పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. భరోసా కేంద్రం ద్వారా బాధితురాలి ప్రకటనను వీడియో రికార్డింగ్ ద్వారా నమోదు చేసి, వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడు సంగాల విజయ్ కుమార్‌ను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నేరానికి ఉపయోగించిన పల్సర్ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.

# శ్రీ వారాహి సహిత ఉన్నత భైరవ దేవాలయంలో.

## వైభవంగా ఆషాడం మాస ముగింపు పూజలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ వారాహి సహిత ఉన్నత భైరవ దేవాలయంలోఆషాడ మాస ముగింపు అమావాస్య సందర్భంగాభక్తులతో కిటకిటలాడిన దేవాలయం దేవాలయంలో శ్రీ వారాహి సహిత ఉన్నత భైరవ దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం అలంకరణభక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్న భక్తులుఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వీరభద్ర నాథ్ మాట్లాడుతూ ఈ అమావాస్య ఎంతో విశిష్టతగా భావిస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూవారు అన్నారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదం స్వీకరించారు. దేవాలయ అభివృద్ధి కమిటీమారుతీల్స్ కాలనీ న్యూ శాంపేట సర్కిల్ కెరియర్ పాయింట్ కాలేజ్ బ్యాక్ సైడ్ చాకిరేవు గుట్ట



# పర్యావరణహిత విగ్రహాలనే వాడదాం.

## కోడిమాల శ్రీనివాసరావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రానున్న గణేష్ నవరాత్రులు శరన్ నవరాత్రుల సందర్భంగా మట్టి విగ్రహాలనే వాడి పర్యావరణాన్ని కాపాడాలని యూత్ ఫర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "మట్టి విగ్రహాలనే వాడదాం పర్యావరణ పరిరక్షిద్దాం" అనే నినాదంతో యువతకు స్థానిక మట్టి విగ్రహాల తయారీ (+జీవీజ దగ్గరలోని) కేంద్రంలో యూత్ లీడర్లకు మట్టి విగ్రహాల ప్రాధాన్యత పిఒపి యొక్క దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వరంగల్ మహానగరంలో దాదాపు 8 నుండి పదివేల పిఒపి విగ్రహాలను నెలకొల్పుతుంటారని అలాగే వెయ్యి నుండి రెండు వేల వరకు మట్టి విగ్రహాలను వినియోగిస్తున్నారని ఈ పదివేల విగ్రహాలను స్థానికంగా ఉన్న జలాశయాలలో నిమజ్జనం చేస్తారు ,విగ్రహాల తయారీలో వాడే పిఒపి రసాయన (కృత్రిమ )రంగులను వాడటం వల్ల జల , భూమి పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని, చెరువులు కుంటలలోని జలచరాలు ,భూగర్భ జలాలు కలుషితమై జలచరాలు చనిపోవడం కలుషితమైన నీరు చెరువు చుట్టుపక్కల దిగువన కిలో మీటరువరకు, ఎగువన 200 మీటర్ల వరకు గల బావులు బోర్ల నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ ముఖ్యంగా వివిధ వినాయక మండపాలు ఏర్పాటు చేసే ఆర్గనైజర్ లకు విజ్ఞప్తి చేస్తూ అందరూ మట్టి విగ్రహాలనునే ఏర్పాటు చేసి పూజించాలని ముఖ్యంగా వినాయకుడు, దుర్గామాత ప్రకృతి ప్రేమికులని వీరిని స్థానికంగా దొరికే పూజా ద్రవ్యాలతో మాత్రమే పూజించి తల్లి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అలాగే మట్టి విగ్రహాల తయారీదారులకు ప్రభుత్వం స్థానిక సంస్థలు తగిన ప్రోత్సాహం ఇతర సబ్సిడీలు ఇచ్చి వారిని ప్రోత్సహించినట్లయితే ఎక్కువ మట్టి విగ్రహాలు తయారు చేసి పర్యావరణ హితుల అవుతారని అన్నారు. కార్యక్రమంలో యూత్ ఫోర్ సొసైటీ ఆర్గనైజర్స్ దేవిశ్రీప్రసాద, సాకేత్, దస్తగిరి, నీరజ్ ,రుత్విక్ చంద్ర, విష్ణు దత్త, రోహిత్ కుమార్, నాగచైతన్య, సాయి చరణ్ ,రామ్ చరణ్, మణిదీప్, నవీన్, కనకం రవి, టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏ ఐ ఎస్ ఎఫ్ 91వ వార్షికోత్సవం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్ ) 91 వ వార్షికోత్సవం ఏ ఐ ఎస్ ఎఫ్ ఘనపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పస్తం పృథ్వీరాజ్ అధ్యక్షతన స్థానిక బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వినర్ మోహమ్మద్ యూనుస్ ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ నాయకులు రహ్మతుల్లా సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం రహ్మతుల్లా మాట్లాడుతూ 1936 ఆగస్టు 12 న ఉత్తరప్రదేశ్, లక్నో లోని బెనారస్ యూనివర్సిటీ లో ఏర్పడి భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్ అని అన్నారు. నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహిస్తూ 90 వసంతాలు పూర్తి చేసుకుంది అని అన్నారు. స్వతంత్రం అనంతరం ఈ దేశంలో శాస్త్రీయ విద్యావిధానం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్ అని అన్నారు. అదేకాకుండా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో ముందుండి అన్ని విద్యార్థి సంఘాలను ఏకం చేసి జె ఏ సి లు ఏర్పాటు చేసి ఆ జె ఏ సీ లకు నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం బలోపేతం చేయడం లో ఏ ఐ ఎస్ ఎఫ్ కీలకపాత్ర పోషించింది అని అన్నారు. ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనుస్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ సేనాని ఏ ఐ ఎస్ ఎఫ్ 90 వసంతాలు పూర్తి చేసుకొని నిరంతరం విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకం గా పోరాటాన్ని కొనసాగిస్తుందని అన్నారు విద్యార్థులు ఏ ఐ ఎస్ ఎఫ్ లో భాగస్వాములై భవిష్యత్ ఉద్యమాలకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు రంజిత్, రోహిత్, తిరుపతి, నిఖిల్, అర్జున్, సంతోష్, అఫ్రోజ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ అధ్యక్షులు సుంకనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో.

### ఇటీవల పదవులు చేపట్టిన పద్మశాలి కుల బాంధవులను సన్మానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం రోజున 21 డివిజన్ ఎల్బీనగర్ లోని పద్మశాలి సేవ సంఘం ట్రస్ట్ భవనంలో ట్రస్ట్ అధ్యక్షులు సుంకనపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన సేవా సంఘం ట్రస్ట్ ఉపాధ్యక్షులు గోరంట్ల రాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా సేవా సంఘం ట్రస్ట్ కార్యదర్శి గోషికొండ సుధాకర్ శకుంతల రంగనాయక స్వామి దేవస్థానం చైర్మన్గా నియమితులైనందులకు పరపతి సంఘం సభ్యులు పిట్టల కోటేశ్వర్ రంగనాయక స్వామి దేవస్థానం ధర్మకర్తగా నియమితులైనందులకు వీరిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు బైరి మురళీకృష్ణ, సంస్కృతిక కార్యదర్శి ఆకేన వెంకటేశ్వర్లు, కోశాధికారి స్వర్గం దశరథం, ట్రస్ట్ సభ్యులు బింగి మహేష్, గాదె ప్రభాకర్, కందికట్ల సదానందం, బైరి సారంగపాణి, పరపతి సంఘం సభ్యులు చిలుపూరి మల్లేశం, చింత కింది వేణుగోపాల్, రామ ప్రసాద్, మార్గం శ్రీనివాస్, వేణు, ఉప్పలయ్య, సుధాకర్, జగదీశ్వర్ దాదాపుగా వందమంది సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లు కూడా ఇవ్వాల్సిందే..

### బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి..

నీలగిరి వార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన 420 హామీలలో భాగంగా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లను కూడా వెంటనే అమలు చేయాలని ఇల్లందకుంట మండల బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గత ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పెన్షన్లను పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ రెండున్నరేళ్లు గడిచినా పెన్షన్ల పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా ప్రజలను మభ్యపెడుతోందని పవన్ రెడ్డి, విమర్శించారు. ముఖ్యంగా వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రకటించిన నేపథ్యంలో మీ-సేవ కేంద్రాలకు వెళ్లిన వృద్ధులు, బీడీ కార్మికులకు సంబంధించి దరఖాస్తు చేసుకునే ఆప్షన్ సైట్‌లో కనిపించడం లేదని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లో కూడా వృద్ధాప్య, బీడీ కార్మికుల వివరాల నమోదు కోసం ప్రత్యేకంగా ఎలాంటి కాలమ్ లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారా? లేదా? సైట్‌లో ఆప్షన్ కనిపించకపోవడానికి ఏమైనా సాంకేతిక సమస్య ఉందా? అనే విషయాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని మట్ట పవన్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే ఆగస్టు 15 నుంచి పెన్షన్లను పెంచి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, వృద్ధులు, బీడీ కార్మికులకు కూడా పెంచిన పెన్షన్‌ను అందించాలని కోరారు. హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..

## అవయవ దాన అవగాహన -- ప్రతిజ్ఞ కార్యక్రమం

### అవయవ దానంపై అపోహలు వీడండి... ఆశను పంచండి - లయన్.గంట వెంకటరమణ రెడ్డి

నీలగిరి వార్త..

ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయం ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మన్‌పూర్ సంయుక్త ఆధ్వర్యంలో జేఎన్టీయూ మంథని కళాశాలలో అవయవ దాన అవగాహన మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు అవయవ దానం యొక్క ప్రాధాన్యత, దాని ద్వారా కలిగే సామాజిక ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో అవయవ దాన ప్రతిజ్ఞ చేయించారు. మరణానంతరం అవయవాలను దానం చేయడం ద్వారా ఇతరుల జీవితాలకు కొత్త ఆశను, వెలుగును అందించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆర్గన్ డొనేషన్ ప్రోగ్రామ్ చైర్మన్ లయన్. గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 25 మంది నేత్రదాతల నుంచి నేత్రాలను సేకరించి, 50 మందికి చూపు అందించేందుకు సహాయం చేయడం జరిగిందని తెలిపారు. అవయవ దానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంచడంతో పాటు, ముఖ్యంగా యువతను ఈ మహత్తర సేవలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు. "మన మరణానంతరం కూడా మన అవయవాలు మరొకరి జీవితానికి వెలుగునివ్వగలవు. అవయవ దానం ద్వారా మానవత్వాన్ని చాటుతూ, మరొక కుటుంబంలో ఆశను నింపవచ్చు. ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన పెంచుకుని, దాతగా ముందుకు రావాలి" అని లయన్. గంట వెంకటరమణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షులు లయన్. బుద్ధార్తి బుచ్చన్న పటేల్, సదాశయం ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మన్‌పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, జేఎన్టీయూ మంథని కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు మంచి చేయాలనే ధృఢ సంకల్పంతో జనసేన పార్టీ లో చేరా.

### 30 ఏళ్లుగా పార్టీ కోసం పని చేసినా గుర్తింపు లేకపోవడం బాధాకరం

### రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నుంచి జనసేన లోకి భారీ చేరికలు.

### జనసేన పార్టీ నాయకులు కరాటే ప్రభాకర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలో గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేశానని, ఎన్నో ఒడిదుడుకులను ఓర్చుకున్నా ఎలాంటి గుర్తింపు లేకపోవడం బాధాకరమని ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన కరాటే ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం శివనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ జనసేన పార్టీ నాయకులు కరాటే ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డానని, కానీ వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీ మూడు ముక్కలాటలా మారి దిగజారి పోయిందన్నారు. వరంగల్ తూర్పు నుంచి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే కనీస గౌరవం, గుర్తింపు లేకుండా వర్గపోరుతో కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. తూర్పు నియోజక వర్గంలో వచ్చిన పదవులను నీకు ఒకటి నాకు ఒకటి అనే సినిమా టికెట్ల లాగా పంచుకుంటున్నారని ప్రభాకర్ ఎద్దేవా చేశారు. అధికార పార్టీలో ఉన్నప్పటికీ గ్రూపు రాజకీయాల వల్ల తనను ఎన్నో విధాల ఒత్తిళ్లకు గురి చేశారనీ ఆయన ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ తూర్పులో జనసేన పార్టీలోకి చాలామంది కార్యకర్తలు, యువకులు చేరనున్నారని కరాటే ప్రభాకర్ వెల్లడించారు. పవన్ కళ్యాణ్ కోసం తాను పార్టీలో చేరలేదని, పేదలకు మంచి చేయాలనే ధృడ సంకల్పంతో జనసేన పార్టీ ఉంది కాబట్టి జనసేనలో చేరడం జరిగిందన్నారు. మా పార్టీ జనసేన అధిష్టానం ఏ విధంగా సూచిస్తే ఆ విధంగా పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కరాటే ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు దామోదర్ రెడ్డి, శివకోటి,సతీష్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.




## చేయూత పింఛన్ ల దరఖాస్తులు స్వీకరించండి.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

నీలగిరి వార్త.:

చేయూత సామాజిక భద్రత పింఛన్ల పథకం కింద అర్హులైన కొత్త లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి గురువారం చేయూత సామాజిక భద్రత పింఛన్లు కొరకు దరఖాస్తులు స్వీకరణ, జలసిరి, ప్రతి సోమవారం అన్ని మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహణ, వనమహోత్సవం తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, మున్సిపల్, వైద్య, ఎక్సైజ్ తదితర అంశాలపై ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేయూత పింఛన్ల కొత్త మంజూరుకు సంబంధించి సెర్ఫ్ సర్క్యులర్ ప్రకారం అర్హతలు, అవసరమైన ధృవీకరణ పత్రాలు, దరఖాస్తు ప్రక్రియపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా మరియు డయాలసిస్ బాధితులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్, గ్రీవెన్స్ కార్యక్రమాల్లో అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకున్నట్లైతే అలాంటి వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో దరఖాస్తు చేయని వారు, అవసరమైన పత్రాలు సమర్పించని వారు లేదా కొత్తగా అర్హత సాధించిన వారు మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఆగస్టు 31, 2026లోగా స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ఎంపీడీఓ కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారి/మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
దరఖాస్తుదారులు ఆధార్, వయస్సు ధృవీకరణ, రేషన్ కార్డు లేదా అవసరమైన ఆదాయ ధృవీకరణ, బ్యాంకు పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు సంబంధిత పింఛన్ వర్గానికి అవసరమైన ప్రత్యేక ధృవీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. పింఛను కొరకు దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని తెలిపారు. అన్ని ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయిచేయు వ్యక్తులకు సహాయతను అందించాలని తెలిపారు. జలసిరిలో చేపట్టిన ఫామ్ పాండ్ల నిర్మాణ పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని ఎంపీడీఓలు, ఏపీఎంలను కలెక్టర్ ఆదేశించారు.




విఓలకు కేటాయించిన లక్ష్యం మేర ఫామ్ పాండ్ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించి, అంచనాలు సిద్ధం చేసి మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.
అలాగే వ్యక్తిగత ఇంకుడు గుంతలు, పెర్కొలేషన్ ట్యాంకులు, కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్‌వెల్ రీఛార్జ్ వంటి జలసిరి పనులను ప్రారంభిం న్ని మండల స్థాయిలో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో ప్రజావాణి నిర్వహణకు ఎంపీడీఓను నోడల్ అధికారిగా వ్యవహరించాలని సూచించారు. అన్ని శాఖల మండలస్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను వెంటనే నమోదు చేసేందుకు హెల్ప్‌డెస్క్, రిజిస్ట్రేషన్ కౌంటర్, డేటా ఎంట్రీ సదుపాయం ఏర్పాటు చేయాలని, అర్జీలు రాయడంలో ప్రజలకు సహాయం అందించాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం తాగునీరు, తగినన్ని కుర్చీలు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఎక్సైజ్ ఈఎస్ కిరణ్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ వెంకటరత్నం మండల కేంద్రాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కడుపు కొడితే ఊరుకునేది లేదు...

### - హుజూరాబాద్‌లో మిన్నంటిన నిరసనలు..

### -కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలంటూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల భారీ ఆందోళన...

నీలగిరి వార్త.

జర్నలిస్టుల హక్కులపైనా, వారి నివేశన స్థలాలపైనా కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి తీరును నిరసిస్తూ హుజూరాబాద్‌లో ఆలకు గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలపై న్యాయస్థానంలో వేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని, సొంత పార్టీ మంత్రులను సైతం దుర్భాషలాడుతున్న స్వామిరెడ్డిని కాంగ్రెస్ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ ప్రెస్ క్లబ్, ప్రజాసంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ పురవీధుల గుండా సాగిన భారీ ర్యాలీతో పధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**50 మంది విలేకరుల పొట్ట కొట్టే కుట్ర...**

ఈ సందర్భంగా హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అధికార పార్టీలో ఉంటూనే మంత్రులకు, క్షేత్తున్న ఆయనపై పార్టీ అధిష్ఠానం తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**బోగస్ బిల్లులు.. ప్రభుత్వ భూమి కబ్జా...**

స్వామిరెడ్డిపై తీవ్రస్థాయిలో అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తాయి. ఏ పని చేయకుండానే ఎం బి రికార్డులు సృష్టించి లక్షలాది రూపాయల ప్రభుత్వ బిల్లులు పొందుతున్నాడని నిరసనకారులు బహిరంగంగా ఆరోపించారు. అంతేకాకుండా, హుజూరాబాద్ పట్టణంలోని సర్వే నంబర్ 125లో గల దాదాపు 300 గజాల విలువైన గా తన వ్యక్తిగత కార్యాలయాన్ని నిర్మించుకున్నారని ధ్వజమెత్తారు. పనులు చేయకుండానే ఎంబి రికార్డులు సృష్టిస్తూ, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించే ఇటువంటి వ్యక్తులు జర్నలిస్టుల్లల ఇళ్ల స్థలాల వ్యవహారంలో నిర్లక్ష్యం తగదు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబు తక్షణమే జోక్యం చేసుకుని ఈ కోర్టు కేసుల చిక్కుముడిని విప్పాలి. విలేకరులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదు." అని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కళాకారుల ఆటపాటలు.. దద్దరిల్లిన నిరసన..**

ర్యాలీ అనంతరం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవంపై కళాకారులు ఆలపించిన ఉద్యమ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి ఆటపాటలతో నిరసన ప్రాంగణం ఉనాయకులు చందుపట్ల జనార్ధన్, వేలూర్ జంనియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులు, ప్రజాసంఘాల నాయకులు, బాధితులు భారీ సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. స్వామిరెడ్డి వైఖరి మారకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.

# యూనియన్ నేతలు మాట్లాడాలి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: కాంట్రాక్టర్లు అంటే కడుపు నింపే వారు తప్ప కడుపు కొట్టే వారు కాదని ప్రముఖ కాంట్రాక్టర్లు కొంగల తిరుపతి రెడ్డి, బర్ల సదానందం అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సివిల్ కాంట్రాక్టర్స్ తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా కొంగల తిరుపతి రెడ్డి, బర్ల సదానందం మాట్లాడుతూ ఆరు నెలల క్రితం జాతీయ కార్మిక సంఘాల పిలుపుతో సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారని అన్నారు. సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి సంస్థ సర్క్యులర్ విడుదల చేయకుండా ఒక్కరోజు వేతనం కోత విధించడం జరిగిందని అందుకు సంబంధించిన డబ్బులు కాంట్రాక్టర్ నుండి రికవరీ చేశారని అన్నారు. జాతీయ కార్మిక సంఘాల నాయకులు తమ బాధ్యతగా తీసుకొని సమ్మెకు సంబంధించి నో వర్క్, నో పేమెంట్ గురించి సింగరేణి సంస్థ ద్వారా సర్క్యులర్ విడుదల చేసి తమకు న్యాయం చేయాలని అన్నారు. తమ నుండి రికవరీ చేసిన డబ్బులను కార్మికుల నుండి రికవరీ చేయడం జరుగుతుంది తప్ప అక్రమంగా కాదని అన్నారు. కాంట్రాక్టర్ నుండి రికవరీ చేసిన డబ్బులు కార్మికులు ఇస్తారా లేక సంస్థ ఇస్తుందా అని అన్నారు. ఈ సమావేశంలో కుంట రవి, వోడాం సాగర్ బాబు, గోమాస వెంకటేష్, మెదరి మల్లేష్, వేణు కుమార్, పోతుగంటి శ్రీనివాస్, నర్సయ్య, దుర్గం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# భార్యపై హత్యాయత్నం కేసులో భర్తకు 13 ఏళ్లు జైలు శిక్ష

**ప్రొద్దుటూరు క్రైమ్ ఆగస్టు 13 (ప్రజా సీమ):**

భార్యను అనుమానంతో హత్య చేసేందుకు ప్రయత్నించిన కేసులో నిందితుడికి 13 సంవత్సరాల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు రెండో అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి కె. సత్యకుమారి తీర్పు వెలువరించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 9 నెలల జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. ప్రొద్దుటూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని చాపాడు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన నేర సంఖ్య 54/2025, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 109(1) కింద ఈ కేసు నమోదైంది. కేసు వివరాల ప్రకారం.. నక్కలదిన్నె గ్రామానికి చెందిన ఎర్రబోయిన భాస్కర్ తన భార్య కళావతిని అనుమానంతో తరచూ వేధిస్తూ, కొడుతూ ఉండేవాడు. 2025 మార్చి 6న మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కళావతి కూలి పనికి వెళ్లి ఇంటికి తిరిగి రాగా, భాస్కర్ ఇంట్లో మాంసం కోసే కత్తి తీసుకుని ఆమెను చంపుతానంటూ దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో కళావతి తలపై మూడు నరికిన గాయాలు, ఎడమ చేతి మణికట్టు, అరచేతి వద్ద, నుదుటిపై, ఎడమ తొడపై తీవ్ర గాయాలయ్యాయి. ఆమె కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకుని 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి చాపాడు ఉపవిభాగ పోలీసు అధికారి టి. భావన కేసు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు.

ఈ కేసులో న్యాయస్థానం సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువైనట్లు నిర్ధారించి భాస్కర్‌కు 13 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే అదనంగా 9 నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొంది. ప్రభుత్వ అభియోగ న్యాయవాది మార్తాల సుధాకర్ రెడ్డి ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. కేసు విచారణ సమయంలో సాక్షులను సకాలంలో న్యాయస్థానానికి హాజరుపరిచిన ప్రస్తుత చాపాడు ఎస్ఐ కె. చిన్నపెద్దయ్య, కోర్టు మానిటరింగ్ ఏఎస్ఐ ఆర్. సాయి ప్రసాద్, చాపాడు సెషన్స్ కోర్టు కానిస్టేబుల్ పీసీ 832 ఎం. గోపాల్‌లను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.



# కళాకారుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**నీలగిరి వార్త:**



మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ కళాకారుల బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పాత బిల్లులు చెల్లించకుండానే పంద్రాగస్టు కార్యక్రమాల కు కళాకారులను ఆహ్వానించడం సరికాదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, జాతరలు, ఉత్సవాల్లో కళా ప్రదర్శనలు ఇస్తూ తెలంగాణ సంస్కృతిని కాపాడుతున్న కళాకారుల కుటుంబాలు బకాయిల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సుమారు రూ.4 కోట్ల నుంచి రూ.7 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు కళా సంఘాలు చెబుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రకటించాలని కోరారు. ఈ నెలలోపే పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని, భవిష్యత్తులో కార్యక్రమం పూర్తయిన నిర్దిష్ట గడువులోనే పారితోషికాలు చెల్లించే విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కళాకారులకు పెన్షన్లు అందించి ప్రభుత్వం భరోసా కల్పించాలని బండ శ్రీనివాస్ కోరారు.

# అమలు కాని హామీలు ఇచ్చి అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్.








**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్.**

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ యువతకు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతూ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామనే హామీని తుంగలో తొక్కారు ఉద్యోగం లేదా జీవనోపాధి లభించే వరకు నిరుద్యోగ భృతి ఒక్కొక్కరికి 4,000 రూపాయలు ఇస్తామని హైదరాబాద్ యూత్ డెకరేషన్ లో పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బ్యాక్లాగ్ పోస్టులకు కూడా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలో రెండు లక్షల ఉద్యోగాల్లో ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు. ప్రతి సంవత్సరం జూన్ రెండవ తారీఖున జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇంతవరకు దాని ఊసే లేదు నిరుద్యోగుల జీవితాలతో రాజకీయాల చేయకుండా... యువత స్వయం ఉపాధికి పది లక్షల వడ్డీ లేని రుణం వెంటనే ప్రకటించాలని.. .. ప్రతి సంవత్సరం మీరు సమర్పించే బడ్జెట్లో విద్యా ఉద్యోగం నిరుద్యోగ భృతి మరియు వడ్డీ లేని జీవనోపాధి కి పది లక్షల రూపాయలకు సంబంధించి ఎలాంటి కేటాయింపులు జరగకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమేనని ... హామీలు.. నోటిఫికేషన్లు.. పరీక్షలు.. ఫలితాలు.. నియామకాలు.. ఈ ఐదు అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని...

**హామీ ఇచ్చింది ఎవరు?**

**ఓట్లు అడిగింది ఎవరు?**

**అధికారంలో ఉన్నది ఎవరు?**

**ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది ఎవరు? నిరుద్యోగుల హక్కుల కోసం ప్రశ్నించడం మా బాధ్యత..**

గడిచిన రెండున్నర సంవత్సరాల నుండి విద్యాశాఖకు ఎడ్యుకేషనల్ మినిస్టర్ లేకపోవడం శోచనీయం.. వీటన్నిటిపై తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిరుద్యోగుల మరియు వారి తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలపై నీళ్లు చల్లవద్దని వద్దని ఈ విషయాలపై తక్షణమే స్పందించాలని లేనియెడల మా సంస్థ జాతీయ చైర్మన్ అయినటువంటి డాక్టర్ చంటి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో పెద్ద ఎత్తున అసెంబ్లీని ముట్టడిస్తామని హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలోని కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి జాతీయ ఉపాధ్యక్షులు కట్టెకోలు గోపీనాథ్ గౌడ్, జాతీయ సహాయ కార్యదర్శి సందీప్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నవీన్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కొనసాగిన తిరంగా ర్యాలీ









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త:**

వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న శుభ సందర్భంలో, 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ... ప్రజల్లో దేశ భక్తిని, జాతీయ ఐక్యతను పెంపొందించేందుకు.. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశభక్తి స్ఫూర్తితో ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి నాయకత్వంలో గాంధీ గంజ్ నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా జేపీఎన్ రోడ్, సుభాష్ రోడ్డు, తిలక్ రోడ్డు, సిరిసిల్ల రోడ్డు, స్టేషన్ రోడ్డు, కమాన్ మీదుగా నిజాంసాగర్ చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. త్రివర్ణ పతాక రెపరెపల మధ్య దేశభక్తి చాటే ఈ మహా ర్యాలీ నిజాంసాగర్ చౌరస్తా లో జాతీయ గీతం జనగణమన ఆలాపన తో ముగిసింది. ఈ ర్యాలీలో పట్టణంలోని వ్యాపారస్తులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బెదిరింపులతో డబ్బుల వసూళ్లు

## ఆత్మహత్యకు ప్రేరేపణ కేసులో ఇద్దరి అరెస్ట్

## ప్రెస్ రిపోర్టర్లుగా పరిచయం చేసుకొని పలువురిని బెదిరించి డబ్బుల వసూళ్లు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీరగిరి వార్త**

వివరాలు వెల్లడించిన కామారెడ్డి పట్టణ ఎస్‌హెచ్‌ఓ నరహరి.కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ క్రైం నం.693/2024లో చేపూరి శిరీష ఆత్మహత్య కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగం, జీతం, సర్వీస్ వివరాలను ఆర్.టి.ఐ ద్వారా సేకరించి, ఉద్యోగం కోల్పోయేలా చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసి మానసికంగా వేధించినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయి. దీంతో కేసును ఆత్మహత్యకు ప్రేరేపణ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.ఈ కేసులో 2 ఇందూరి సిద్దా గౌడ్, 3 లాండే భాస్కర్‌లను 13.08.2026న కామారెడ్డి ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, నేరానికి సంబంధించిన కీలక విషయాలను వెల్లడించినట్లు తెలిపారు. అనంతరం వారిని కామారెడ్డి గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచారు.దర్యాప్తులో నిందితులు తమను ప్రెస్ రిపోర్టర్లుగా పరిచయం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్ వ్యక్తులను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడైంది. వారిపై ప్రతికూల వార్తలు ప్రచురిస్తామని, అధికారులకు ఫిర్యాదులు చేస్తామని, ఉద్యోగాలు పోయేలా చేస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆధారాలు లభించాయి.ఇలాంటి బెదిరింపులు, డబ్బుల వసూళ్లకు సంబంధించి కామారెడ్డి, యల్లారెడ్డి, దోమకొండ, గాంధారి, దేవునిపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలోనూ పలు కేసులు నమోదైనట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుత కేసులో కూడా ఇదే విధమైన పద్ధతిలో మృతురాలిపై ఒత్తిడి, బెదిరింపులు, మానసిక వేధింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# రాష్ట్ర స్థాయి ఇంటర్‌లో ప్రతిభ చాటిన కామారెడ్డి విద్యార్థులకు ఘన సన్మానం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని సాందీపని కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.
ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ల చేతుల మీదుగా హైదరాబాదులోని బంజారా కొమరం భీం భవన్లో ఘనంగా సన్మానించారు. ఇంటర్మీడియట్ బైపీసీ ప్రథమ సంవత్సరంలో సాందీపని కళాశాలకు చెందిన ఐమాన్ మసీర 440 మార్కులకు గాను 439 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు సాధించారు. అత్యుత్తమ మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఆమెను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అభినందించారు. అదే విధంగా ఇంటర్మీడియట్ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో ఆస్మా జబీన్ రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి విశేష ప్రతిభను కనబరిచారు. ఇద్దరు విద్యార్థుల ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం వారిని ఘనంగా సత్కరించి, ప్రోత్సాహకంగా ల్యాప్‌టాప్‌లను అందజేసింది .ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.కామారెడ్డి పట్టణానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించడం పట్ల సాందీపని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐమాన్ మసీర, ఆస్మా జబీన్లను పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, కళాశాల యాజమాన్యం అభినందిస్తూ.. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని






# కామారెడ్డిలో నాటు సారా ముఠాపై ఎక్సైజ్ దాడులు

## 220 కిలోల నల్ల బెల్లం, 64 కిలోల పటిక స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నాటుసారా తయారీకి వినియోగించే 220 కిలోల బెల్లం, 64 కిలోల పటికతో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు కామారెడ్డి ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారిపై కేసు నమోదు చేశారు. ఈ దాడులుఆగస్టు 13, 2026న జరిగాయి.కామారెడ్డి జిల్లాలో నాటు సారా తయారీ, అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాపై ఎక్సైజ్ అధికారులు విజయవంతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నల్ల బెల్లం, పటికతో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.

### ముఖ్య విషయాలు

ఈ దాడుల్లో అక్కడ నిల్వ ఉంచిన 160 కిలోల నల్ల బెల్లం, 54 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు.
మొత్తం స్వాధీనం వివరాలు మొత్తంగా ఈ దాడుల్లో 220 కిలోల నల్ల బెల్లం, 64 కిలోల పటిక, ఒక ఇండికా కారును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి.

### కిలోల పటిక స్వాధీ

కామారెడ్డి జిల్లాలో నాటు సారా తయారీ, అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాపై ఎక్సైజ్ అధికారులు విజయవంతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నల్ల బెల్లం, పటికతో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.కామారెడ్డి జిల్లాలో నాటు సారా తయారీ, అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాపై ఎక్సైజ్ అధికారులు కొరడా విసిరారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా సిరిసిల్ల రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పదంగా ఉన్న ఒక ఇండికా కారును అడ్డుకున్నారు. తనిఖీ చేయగా, అందులో 60 కిలోల నల్ల బెల్లం, 10 కిలోల పటిక లభించాయి. దీంతో వీర్నపల్లి గ్రామానికి చెందిన భూక్య గంగాను అదుపులోకి తీసుకుని, కారును స్వాధీనం చేసుకున్నారు.నకిలీ పత్రాలతో భూమి రిజిస్ట్రేషన్: ముగ్గురు అరెస్ట్
నకిలీ పత్రాలతో భూమి రిజిస్ట్రేషన్: ముగ్గురు అరెస్ట్

### మరో దుకాణంలో బారీగా స్వాధీనం

నిందితుడు భూక్య గంగా ఇచ్చిన వాంగ్మూలం మేరకు అధికారులు కాయరెడ్డి గంజ్ మార్కెట్లోని కృష్ణ కుమార్కు చెందిన దుకాణంలో సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్కడ నిల్వ ఉంచిన 160 కిలోల నల్ల బెల్లం, 54 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు.



ఈ క్రమంలో దుకాణం యజమాని అనిల్ కృష్ణ కుమార్ను కూడా అరెస్ట్ చేశారు.

### మొత్తం స్వాధీనం వివరాలు

మొత్తంగా ఈ దాడుల్లో 220 కిలోల నల్ల బెల్లం, 64 కిలోల పటిక, ఒక ఇండికా కారును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

### అక్రమ రవాణాపై కఠిన చర్యలు

నాటు సారాయి తయారీ, నిల్వ, రవాణా లేదా దాని తయారీకి ఉపయోగించే ముడి సరుకుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎక్సైజ్ అధికారి బి. ముకుంద రెడ్డి హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ, ఎస్ఐ విక్రమ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జాన్, కానిస్టేబుళ్లు గోరి, పవన్ కుమార్, రాజు, బాబు, శరత్ బాబు పాల్గొన్నారు. ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో ఈ దాడులు విజయవంతంగా నిర్వహించారు.

# ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో సీఈఓ వివేక్ యాదవ్ సమీక్ష

**కాకినాడ జిల్లా,నీలగిరి వార్త:**

రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఎస్-ఎస్ఆర్ (స్పెషల్ సమ్మరీ రివిజన్), ఫారం--6, 7, 8 తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ ఐఏఎస్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. అమరావతిలోని 5వ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై జిల్లా వారీగా సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, ఫారం--6, 7, 8 దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.
కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డీఆర్ఓ డా. తిప్పే నాయక్, కాకినాడ ఆర్డీఓ మల్లి బాబు, పెద్దాపురం ఆర్డీఓ కృష్ణమూర్తి, ఎన్నికల




సెల్ పర్యవేక్షకులు జగన్నాథం తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# నేడు కామారెడ్డిలో కాంగ్రెస్ పాదయాత్ర

## సత్యాగ్రహం కాంగ్రెస్? పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పాదయాత్ర, సత్యాగ్రహం నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్? పేర్కొన్నారు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కాంగ్రెస్? పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పాదయాత్ర, సత్యాగ్రహం నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్? పేర్కొన్నారు. హల్ద్వానీలో కాంగ్రెస్ ర్యాలీ జరిగిన ప్రదేశాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన ఘటనను ఖండిస్తూ శుక్రవారం సాయంత్రం ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.ఖర్గేకు సంఘీభావంగా..మల్లికార్జున్? మాట్లాడుతూ.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ పాదయాత్ర, సత్యాగ్రహాన్ని విజయవంతం చేయాలని కోరారు. మహాత్మా గాంధీ లేదా అంబేద్కర్ విగ్రహం వద్ద పాదయాత్ర అనంతరం సత్యాగ్రహం నిర్వహించి, వివక్ష, అంటరానితనం, రాజ్యాంగ విలువలకు విరుద్ధమైన చర్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరసన తెలియజేస్తుందని చెప్పారు.



# ఈనెల 17వ తేదీన జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి: ఏపీయూడబ్ల్యూజే

**నీలగిరి వార్త:**

ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 17వ తేదీన రాజంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని చారవాణి ద్వారా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి రాజంపేట తాలూకా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలూకా కమిటీ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి యూనియన్ బలోపేతానికి పనిచేయాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు కమిటీ సభ్యులకు ముందుగా సమాచారాన్ని అందించాలని తెలియజేశారు. కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేసే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు పాల్గొన్నారు.



# రెండేళ్ల నమ్మకం భవిష్యత్తుకు బంగారు బాట

**నీలగిరి వార్త:**

గురువారం ఆత్మకూరు నియోజకవర్గంలోని మరిపాడు మండలం ఎపిలి కుంట గ్రామంలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూర్ అబ్జర్వర్ శనివారపు మోహన్ రెడ్డి డోర్ టు డోర్ కరపత్రాలను ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి ప్రగతిని,అందిస్తున్న పలుసంక్షేమ కార్యక్రమాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కూటమి పాలనపై వారికి ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేశారు.



## అలా ..రజనీకాంత్ గారితో జతకట్టా
# శ్రియా శరణ్
## అనుభవాలు



టాలీవుడ్, కోలీవుడ్ తార నటి శ్రియ శరణ్ సూపర్ స్టార్ రజనీకాంత్ తో నటించిన 'శివాజీ: ది బాస్' సినిమా బ్లాక్‌బ స్టర్‌గా నిలిచిన సంగతి తెలి సిందే. శ్రియ కెరీర్ లోనే అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలి చింది. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఒక మధురమైన జ్ఞాపకాన్నిశ్రియ తాజాగా పంచుకున్నారు. దర్శకుడు శంకర్ తనకు ఆ అవకాశం ఇచ్చిన వైనం గురించి ఆమె మాట్లాడుతూ. ఒకరోజు శంకర్ సర్ నాకు ఫోన్ చేసి, 'ఒక సినిమా ఉంది, అందులో పనిచేస్తావా?' అని అడిగారు. నేను సరేనని చెప్పాను, ఆయన 'సరే' అన్నారు. నేను అక్కడికి వెళ్లేసరికి చాలా మంది ప్రముఖులు వచ్చారు. ఎ.ఆర్. రెహమాన్ సర్, రజనీకాంత్ సర్ వచ్చారు. అప్పుడు నేను శంకర్ గారిని చూసి, 'ఇది కచ్చితంగా చాలా పెద్ద సినిమా అయి ఉంటుంది' అనుకు న్నాను, ఎందు కంటే అక్కడ అంత పెద్ద వాళ్ళంతా గుమిగూడారు. అప్పుడు ఆయన నన్ను చూసి, 'మీ కో-స్టార్ రజనీ కాంత్ సర్‌ని కల వండి' అని చెప్పారు. దానికి నేను షాక్ అయ్యి 'అవునా? సరే!' అన్నా ను. ఆ తర్వాత అక్కడ ఎ.ఆర్. రెహ మాన్ సర్ ఉన్నారు, అలాగే సిని మా టోగ్రాఫర్ కే.వి. ఆనంద్ సర్ కూడా ఉన్నారు' అంటూ రజనీ కాంత్‌తో తన మొదటి పరిచయ క్షణాలను శ్రియ ఎంతో [illegible] గుర్తుచేసుకున్నారు.

## లోకేశ్ కనగరాజ్ చిత్రం డిసికి పెరుగుతున్న కలెక్షన్లు



కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ హీరోగా అరంగేట్రం చేసిన తొలి చిత్రం 'డీసీ' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన కలెక్షన్లతో దూసుకుపోతోంది. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ తమిళ యాక్షన్ డ్రామా ఇండియన్ మార్కెట్లో మొదటి రోజు నుంచే మంచి వసుళ్లను రాబడుతున్న సంగతి తెలిసిందే. ఫస్ట్ డేనే రూ. 6 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టిన ఈ చిత్రం అనంతరం వరుసగా కలెక్షన్స్‌తో దూసుకుపోతుంది. తాజాగా ఆరో రోజు కూడా బాక్సాఫీస్ వద్ద తన జోరును కొనసాగించింది. వర్కింగ్ డేస్‌లోనూ ఈ చిత్రం పట్టుసడలించకుండా మంచి వసూళ్లను రాబడుతోంది. కేవలం ఆరో రోజే భారతదేశంలో సుమారు రూ. 5 కోట్లు నెట్ రాబట్టగా, ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా కలెక్షన్లు రూ. 58.62 కోట్లకు పైగా చేరుకున్నాయి. వీకెండ్ కల్లా ఈ చిత్రం రూ. 60 కోట్ల మార్క్‌ను దాటే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 'విక్రమ్', 'లియో', 'కూలీ' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్, ఈ చిత్రంతో పూర్తి స్థాయి నటుడిగా మారడం విశేషం. ప్రస్తుతం లోకేష్ అల్లు అర్జున్‌తో 'ఏఏ23' ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నారు.



## రజనీకాంత్ ధర్మన్ మూవీ సెకండ్ షెడ్యూల్ ప్రారంభం

సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ధర్మన్' చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం సెకండ్ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఒక వీడియోను విడుదల చేసింది. 'ఓ మై కడవులే', 'డ్రాగన్' వంటి వైవిధ్యమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' బ్యానర్‌పై ఈ సినిమా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రజనీకాంత్ సరసన సిమ్రాన్, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తుండగా, కమెడియన్ యోగి బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఇదివరకే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రజనీకాంత్ రక్తంతో తడిసిన సర్జికల్ టూల్ పట్టుకుని 'ది డెడ్లీ డాక్టర్' ట్యాగ్‌లైన్‌తో కనిపించి ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేశారు. ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న ఈ రెండో షెడ్యూల్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ అవుతోంది.



SUPERSTAR RAJINIKANTH'S
IMMEDIATE AFTER JAILER 2 IS WITH DIRECTOR SUNDAR.C
PRODUCED BY KAMAL HAASAN UNDER RAJ KAMAL
INTERNATIONAL BANNER.



# రాకాలో మరో ముగ్గురు ముద్దుగుమ్మలు
## జాన్వీ, రష్మిక, మృణాల్ ఉన్నట్లుగా ప్రచారం





అల్లు అర్జున్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'రాకా' సినిమాకి సంబంధించి చిత్రబృందం ఇప్పటివరకూ అధికారికంగా బయట పెట్టింది కొన్ని విషయాలే! ఇందులో నటిస్తున్న తారాగణంపై కూడా ఇంకా పూర్తిగా స్పష్టత లేదు. కథానాయికగా దీపికా పదుకొణె పేరు మాత్రమే ఇప్పటివరకూ ఖరారైంది. ఆమెతోపాటు... మరో ముగ్గురు ప్రముఖ కథానాయికలు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నట్టుగా ప్రచారం సాగుతోంది. అతిథి పాత్రల గురించి కూడా ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఆ పరంపరలోనే షారుక్ ఖాన్, షాహిద్ కపూర్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ సినిమాలోని కథానాయికల పాత్రలపై కూడా కొన్ని కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్టుగా బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. మొదట్నుంచీ ముంబయిలోనే ఈ సినిమా చిత్రీకరణ సాగుతుండడం, అక్కడ్నుంచి పలు విషయాలు ప్రచారంలోకి వస్తుండడంతో సినీ ప్రేమికులు వాటి గురించి ప్రత్యేకమైన ఆసక్తిని కనబరుస్తూ చర్చించుకుంటున్నారు. దీపిక ఇందులో గర్భవతిగా కనిపించనున్నారని, ఆమె ప్రస్తుతం గర్భంతోనే ఉండటం సినిమాకి కలిసొచ్చిందని బాలీవుడ్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఆమె ఈ నెలలోనే ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. అలాగే ఇందులో మరో కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ ఓ గిరిజన యువతిగా శక్తిమంతమైన పాత్రలో కనిపిస్తారని, రష్మిక పాత్ర దీపికా పాత్ర చేసే పోరాటానికి మార్గ నిర్దేశనం చేసే పాత్రలో కనిపించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇందులో మృణాల్ ఠాకూర్ కూడా ఓ కీలకపాత్రని పోషిస్తున్నట్టు సమాచారం. 'రాకా' ప్రపంచంపైనా, ఇందులోని పాత్రలపైనా స్పష్టత రావడానికి మరింత సమయం పడుతుంది. పురాణాలు, ఆధునిక కాలం మేళవింపుగా ఈ చిత్రం రూపొందు తున్నట్టు తెలుస్తోంది. అట్లీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మి స్తోంది.